# ఇవా మేం కన్న కలలు

-కందుకూరి వెంకట మహాలక్ష్మి

"తాతయ్యా! బామ్మ గుడ్లు తేలేస్తోంది. ఇప్పుడన్నా ఒక్కసారి డాక్టర్ని తీసుకురా తాతయ్యా! ఏమిటో భయంగా ఉంది" అంటూ ఏడుస్తూ వచ్చిన స్వర్ణని చూసి పేలవంగా నవ్వి కుర్చీలోంచి లేచి భార్య పడుకున్న గదిలోకి నడిచాడు నరసింహంగారు.

పట్టెమంచం అంచుని కూర్చుని, మంచానికి అతుక్కుపోయినట్లున్న భార్య జయమ్మ చేతిని తన చేతిలోకి తీసుకుని, రెండో చెయ్యి ఆమె తలక్రిందపెట్టి ఎత్తి వళ్ళో పెట్టుకున్నాడు. ఆ క్షణం కోసమే ఎదురు చూస్తున్నట్లున్న జయమ్మ కళ్ళెత్తి భర్తవైపు చూసి ఏవో చెప్పాలని ప్రయత్నించి విఫలురాలయి యాభై ఏళ్ళ వివాహ బంధాన్ని తెంపేసుకుని "ఇంక మీకూ నాకూ ఋణం తీరిపోయిం"దంటూ భర్త ఒడిలోనే ఆఖరి శ్వాస విడిచింది.

నరసింహంగారు జయమ్మ తలని రెండు చేతులతో ఎత్తి మంచంమీద పడుకోపెడుతుండగా రెండు కన్నీటి బొట్లు ఆమె నుదుటిమీద పడి జారిపోయాయి. పక్కనే నిలబడ్డ స్వర్ణ, సుధీర్‌లు ఒక్కసారి ఘొల్లుమన్నారు. ఏడవొద్దని కళ్ళతోటే సంజ్ఞ చేసిన నరసింహంగారు కండువా భుజాన వేసుకుని బైటికెళ్లారు.

మరోగంటకి బ్రాహ్మలొచ్చారు. జయమ్మని తీసుకెళ్లి శ్మశానంలో జరపవలసిన తంతు జరిపించి సుధీర్‌తో ఇంటికి వచ్చారు.

గదిలో కూర్చుని ఎక్కెక్కి ఏడుస్తున్న స్వర్ణని వూరుకోబెట్టి తనే లేచాడు వంట చెయ్యడానికి.

"డాక్టర్ చేత మందిప్పించి వుంటే బామ్మకి జబ్బు తగ్గిపోయేదేమో తాతయ్యా!'' అన్న స్వర్ణమాటలకి 'ఊ' అని 'మజ్జిగ పొయ్యమ్మా!' అన్నాడు నరసింహంగారు.

పది, పదకొండు, పన్నెండు రోజులు కూడా గడిచి పోయాయి. ఆ తంతులకి రావలసిన బ్రాహ్మలు తప్ప మరెవ్వరూ ఆ గుమ్మంలోకి రాలేదు.

స్వర్ణ, సుధీర్‌లకి తాతయ్య ప్రవర్తన చాలా విచిత్రంగా వుంది. పట్నంలో ఉన్న తమకి "జయమ్మ సీరియస్" అన్న టెలిగ్రాము అందడం, వెంటనే రావడం, వచ్చిన నాలుగు రోజులకే జయమ్మగారు పోవడం జరిగింది. వాళ్ళు వచ్చిన దగ్గరనుంచీ చూస్తున్నారు, జయమ్మని డాక్టర్ వచ్చి చూడటం గానీ, ఓ మందూ, మాకూ వెయ్యడం గానీ జరగలేదు. ఎన్నిసార్లు అన్నా నరసింహంగారి నోట 'ఊ' అన్న శబ్దం తప్ప మరే జవాబు వచ్చేదికాదు. అంతకంటే ఆశ్చర్యం ఆమె పోయాక ఒకే ఒక్క స్నేహితుడికి తప్ప మరెవరికీ ఓ కార్డు ముక్క రాయడంగానీ, ఓ ఇరుగూ పొరుగుకీ కబురు చెయ్యడంగానీ, కనీసం పదోరోజు కన్నా ఎవర్నన్నా పిలవడంగానీ చెయ్యని నరసింహంగార్ని చూస్తుంటే స్వర్ణ, సుధీర్‌లకి అయోమయంగా వుంది. ఓ సారి ఆయన్ని చూస్తే పట్టలేని కోపం వచ్చేది, ఓ సారి చిరాకేసేది. ఏది ఏమైనా ఆయన వీళ్ళకి అర్థంలేని మనిషయ్యారు. ఏమడగాలన్నా వారికి ధైర్యం చాలేదికాదు.

తిరిగి పట్నం వెళ్ళిపోతున్న స్వర్ణ, సుధీర్‌లు ధైర్యం కూడదీసుకుని నరసింహంగారి దగ్గరకొచ్చి, ఇన్నాళ్ళూ మీకు బామ్మ, బామ్మకి మీరు తోడున్నారు, యింక మాతో వచ్చేయండి తాతయ్యా! ఒక్కరూ వుండాలి కదా!'' అన్న మాటలకి పిల్లలిద్దరివైపూ చూసి 'చూడు సుధీర్! నువ్వు ఢిల్లీ చేరగానే కైలాస్ కోరిలో వున్న నా స్నేహితుడు మహేంద్రని కలు. ఆయన రాసిమ్మన్నట్లు అప్లికేషను రాసియ్యి. అమెరికాలోని పై చదువుకి ఏర్పాటు చేశాను. స్వర్ణనికూడా తీసుకెళ్ళడానికి నేను టిక్కెట్టు తెప్పిస్తున్నాను. అక్కడ తనూ కావాలంటే చదువుకోవచ్చు. దానికి కావలసిన ఏర్పాట్లన్నీ మహేంద్ర చూస్తాడు. అతను గొప్ప సైంటిస్టు. ఇవిగో డ్రాఫ్టులు. ఈ డబ్బు మీ అకౌంటులో జమ చేసుకుని ప్రయాణానికి అవసరమైన ఖర్చులు

పెట్టుకోండి" అని అక్కడి నుంచి లేచి వెళ్ళిపోయాడు.

ఇంకా ఏదేదో చెప్పాలని నాలుగు రోజులుగా రిహార్సిల్సు వేసుకుని వచ్చిన స్వర్ణ, సుధీర్ల నోళ్ళు మూతపడిపోయాయి. నరసింహంగారి మాటలు వింటూ, యంత్రాల్లా ఆయనిచ్చిన కవర్ని అందుకుని ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

ఢిల్లీ విమానాశ్రయంలో వీడ్కోలు చెప్పడానికి వచ్చిన నరసింహంగార్ని చూస్తూ గుడ్లనీళ్ళు కుక్కుకుంటున్న స్వర్ణ, సుధీర్లని అక్కున జేర్చుకుని ఏ విచారాలు పెట్టుకోకుండా హాయిగా బ్రతకండి అంటూ ఇద్దర్నీ ఆశీర్వదించి సాగనంపి, తిన్నగా రైలుస్టేషన్కువచ్చి తన వూరికొచ్చేశాడు నరసింహం

## గుడియా! ...ఓ గుడియా!

ఇది సినిమానా? నిజమా?
సినిమాలాంటి నిజమా?
నిజంలాంటి సినిమానా?
ఆ ఇద్దరిలో ఎవరు.. కాదు.. కాదు...
ఆ ఇద్దరికీ నేనెవరినో తేల్చి చెప్తారా!
పారాణి ఆరక ముందే మొదలయిన యుద్ధం
ఇప్పుడు నా జీవితాంతం పరుచుకుందేంటి?
అతని మాయం పీడకలలా మిగిలిపోయిన రోజున
జారుతున్న ధైర్యం దుప్పటి లాక్కుని
ఎన్నో వసంతాల ఎదురు చూపులకి తెరదించి
కొత్త చివుళ్ళ పందిరిని పదిలంగా అల్లుకుంటే
హఠాత్తుగా పాత చివురొచ్చి పలకరించటం
సంక్షోభమా... సంతోషమా?
విధి ఆడుతున్న ఆటా!
ఈ ఆటలో బంతి నేనా? నా పాపా?
గుండెల్ని మండించే తీర్పునిచ్చే హక్కున్న
ఈ మతం, సమాజం నా కన్నీళ్ళ నెప్పుడైనా
పట్టించుకుందా?
ఈ మీడియాలకూ, లైవ్ షోలకూ
నన్నెర వేయటం ఇంకా ఎంత కాలం?
నా బతుకు నెవరితో ముడేసుకోవాలో
నా పేగు బంధాన్నెక్కడ తెంపుకోవాలో...
నన్ను నిర్ణయించుకోనీయనంత కాలం
నేను గుండె లేని గుడియానే... గుడియానే!
(గుడియాకు సానుభూతితో)

—డా. చిల్లర భవానీదేవి

గారు.

ఇంటి తలుపులు తీసిన నరసింహంగారికి ఎదురుగా జయమ్మ ఫొటో దుమ్ముపట్టి, ఎండిపోయిన పూలమాలతో కనపడింది. పునిస్త్రీగా పెద్దబొట్టుతో కళకళలాడుతున్న ఆ యిల్లాలు తన్ని జాలిగా చూస్తున్నట్లనిపించింది.

"యాభై ఏళ్ళపాటు కష్టనుఖాలని కలిసిపంచుకుని, నా బాటని నడిచి, నా మాటకి ఎదురు చెప్పని మహాసాధ్వి. అలాంటి నిన్ను తిరిగిరాని చోటికి పంపేశాను జయా! ఇద్దరు అనాధల్ని పెంచి పెద్దచేసి, చదువులు చెప్పించి, పెళ్ళిచేసి, ఉద్యోగం వేయించి వాళ్ళని ఎంతో దూరదేశానికి పంపి ఆ బంధాన్ని కూడా దూరం చేసుకున్నాను. ఇంక నాకు నేనే మిగిలాను. ఎందుకు? ఎవరికోసం వున్నాను జయా!" అనుకుంటూ కండువాతో మంచంమీద దుమ్ము దులిపి, నడుంవాల్చి, రెండు చేతులూ తలక్రింద పెట్టుకుని దూలాల వైపుకి చూస్తూ పడుకున్న నరసింహంగారి జ్ఞాపకాలు యాభైఏళ్ళ వెనక్కి పరుగులెట్టాయి. ఆ వయసు తిరిగి రానిది కానీ జ్ఞాపకాలు మరువలేనివి.

ఇరవయ్యో ఏట జయమ్మ నా జీవిత భాగస్వామిగా ప్రవేశించింది. జయతో పంచుకున్న యాభై ఏళ్ళ జీవితంలోని ఏ ఒక్కరోజూ మర్చిపోలేనిది. ఆ మహాలక్ష్మి ఆ యింట్లో అడుగుపెట్టిన వేళావిశేషం అనే చెప్పాలి. నా జీవితం దేదీప్యమానంగా వెలిగింది. దానికి తోడు ఆ ఇల్లాలి నెమ్మది, నమ్రత, ఔదార్యం తనకి మరింత ప్రతిష్ఠనే తెచ్చాయి. అనుక్షణం కంటికి రెప్పలా చూసుకుంటూ, వేళకి అన్నీ అమర్చిపెట్టేది. అలాంటి ఉత్తమురాలిని, "బామ్మకి మందిప్పించు తాతయ్యా!" ఒక్కసారి డాక్టర్ని పిలు తాతయ్యా! అంటూ పిల్లలు ఏడ్చినా శిలలా కదలకుండా, డాక్టర్ని పిలవకుండా, ఓ మందూ, మాకు వెయ్యకుండా వూరుకుని చేతులారా చంపేసుకున్నాను. స్వర్ణ, సుధీర్లు నన్నో కర్కోటకుడిగా తిట్టుకుని వుంటారు. నిజమే- వారు తిట్టినా తప్పులేని పనే చేసాను. కారణం?? ఆ అమాయక ప్రాణులకి ఏం తెలుసు? నిజాన్ని తెలుసుకుంటే బ్రతకగలరా?

వయసు మీరుతున్న ఆడదానికైనా, మగవాడికైనా ఒకరి అండని బ్రతకాలనుకోవడం సహజం. కానీ, నేను చేసింది ఏమిటి? నన్నునేను ఒంటరి వాడిని చేసుకున్నాను. ఎన్నడూ ఇరుగు, పొరుగుని పలకరించలేదు. ఊళ్లో స్నేహితులులేరు. బంధువులనే వాళ్ళతో ఏనాడో బంధాలు తెంచేసుకుని అందరికీ దూరంగా పారిపోయివచ్చి ఏకాకిలా బ్రతుకుతున్నాను. ఎందుకు??

నరసింహంగారు ఏ జిల్లాలో పనిచేసినా ఆయన డిపార్టుమెంటులో ప్రతీ ఉద్యోగీ గడగడలాడుతూ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించవలసిందే! ఎక్కడ ఎట్టి అన్యాయం జరిగిందని తెలిసినా దాని అంతు చూసే వరకూ వూరుకోని వ్యక్తి. మంచి వారివద్ద ఎంత మంచి వ్యక్తో చెడ్డవారిపట్ల అంత దుర్మార్గంగానూ వ్యవహరించే నరసింహంగారంటే పేదలకీ, పెద్దమనుష్యులకీ గౌరవం, అభిమానం, లంచగొండివారికీ, మోసగాళ్ళకీ భయం, కోపం.

ఆయన భార్యగా ఆయనతో సరితూగిన వ్యక్తి జయమ్మ. వారికి అనురాగాల పంటగా ఆ ఇంట ఓ కొడుకూ, కూతురూ కలిగారు. కొడుక్కి దయార్ద్ర, కూతురికి కరుణ అని పేర్లు పెట్టుకుని వారిని ఎంతో అనురాగంతో పెంచసాగారు. పిల్లలు పుట్టేక ఆయన జిల్లాకి అధికారయ్యారు. నరసింహంగారి బంధుమిత్రులంతా ఆయన అదృష్టాన్ని కొనియాడారు. ఉద్యోగరీత్యా ఉన్నతుడు, మనిషిగా ఉత్తముడు. బంగారానికి తావి అబ్బినట్లు ఆ కుటుంబ సభ్యుల ఉన్నతి కూడా తోడయింది.

కొడుకు పిహెచ్‌డి చేసి సైంటిస్టుగా సెటిలయ్యాడు. కూతురు ఎంఏ పూర్తిచెయ్యగానే మంచి సంబంధం చూసి పెళ్ళిచేశాడు. కూతురు పెళ్లయిన ఏడాదికి మంచి సంబంధం చూసి కొడుకుకి పెళ్ళిచేశాడు. ఇంతవరకూ మాకు ఒక కొడుకు, ఒక కూతురు కానీ, ఇక ముందు యిద్దరు కొడుకులు, యిద్దరు కూతుళ్లు అనుకుని అదే అనురాగంతో అల్లుడిని, కోడల్ని చూసుకోసాగారు. మరో ఏడాదికి కూతురికి ఓ కొడుకు, ఆపై ఏడాదికి కొడుక్కి ఓ కూతురు కలిగారు.

కాలం ఒకే రీతిలోపోతే కథలే వుండవన్నారు. అదే జరిగిందీ కుటుంబంలో. పాల కుండలో

## బంధం

వాడిక్కడ కొన్ని విత్తనాలను తెచ్చి
నాటుకున్నాడు
నా చెమట చుక్కలు జల్లి
వాటిని మొలక లెత్తించమన్నాడు.
రూపాయలుగా మారిన నా కాలం
వాటిని కనిపెట్టుకుంటూ కరిగిపోయింది
నా సత్తువని కొంచెం కొంచెం గెత్తాన్ని చేసి
మొక్కలు మానులయ్యేలా తీర్చిదిద్దాను
నా యవ్వనం వాటి మొదళ్ళ దగ్గర
పాతుకుపోయి... చెట్లకి చేవనిచ్చింది.
చీడ పీడలు
నిత్యం కదలాడిన నా కళ్ళ నిఘాలో
తుడిచి పెట్టుకుపోయాయ్.
నా పగళ్ళన్నీ... ఇక్కడ అడుగడుగునా తిరిగి
నందన వనాన్ని తీర్చి దిద్దాయ్
వసంతం ఇక్కడికి వలసొచ్చి
హాయిగా విరబూసింది
పున్నమిరాత్రుల వెన్నెల....
చెట్ల గుబుర్లలో దూరి దొంగాటలాడింది
ఎన్ని పిట్టలు కొమ్మకొమ్మనీ చేరి
కొత్తపాటలు పాడాయి?
ఎన్ని సీతాకోకచిలుకలు రెమ్మరెమ్మకీ తిరిగి
కమ్మని తేనెలు తాగాయి.
పూలు కాయలై, కాయలు పళ్ళయ్యే తరుణంలో
ఒక రోజు వాడు నిర్దయగా అన్నాడు
"ముసలోడా... ఇక నీ కాపలా సరిపోదని"
దోసిట్లో పోసిన కాసిన్ని కాసుల్ని
కన్నీటితో కడుగుతూ కదలక తప్పలేదు
భారంగా
కనిపించని పిచ్చి అనుబంధమేదో....
ఇంకా ఆ చెట్ల నీడల్లోనే తచ్చాడుతోంది.

– గరిమెళ్ల నాగేశ్వరరావు

విష బిందువు పడింది. కాలం ఆ దంపతుల్ని కాటేసింది.

ఒక ఘోరమైన వార్తని మోసుకొచ్చాడో సాయంకాలం ఆ నంపంగి వనంలాంటి సంసారంలోకి అల్లుడు.

"మామయ్యగారూ! కరుణ – కరుణ" అంటూ ఇక ముందుకి చెప్పలేక కూలబడిపోయిన అల్లుడిని సముదాయించి, విషయం తెలుసుకున్న నరసింహం గారు నిజంగా నరసింహావతారమే ఎత్తారు. జయమ్మగారు కుళ్ళి కుళ్ళి ఏడవసాగింది.

"మామయ్యగారూ! నా ఆఫీసులోనే పని చేస్తున్న నా స్నేహితుడు గోపాలం తరచూ మాయింటికి రావడం, అంతా కలిసి కబుర్లు చెప్పుకోవడంతో ప్రారంభమయిన పరిచయం వారి మధ్య ఆకర్షణగా మారింది. రెండు రోజులక్రితం కరుణ అతనితో లేచిపోయింది" అంటూ అల్లుడు చెప్పిన మాటలు విన్న నరసింహంగారు కోపం పట్టలేకపోయాడు. మర్నాడు అల్లుడిని తీసుకుని కరుణ దగ్గరికి వెళ్లాడు. నిప్పులు కురిసే కళ్ళతో చూస్తూ తిట్టి తిట్టి పోశాడు. భర్త "వచ్చెయ్యి కరుణా! నీ తప్పు మన్నించి ఏలుకుంటాను, మామూలుగా మనం బ్రతుకుదాం. మనవి పరువుగల కుటుంబాలు. కనీసం నీ సుధీర్ కోసమన్నా రా!" అంటూ బ్రతిమాలుతున్న భర్త మాటలు గానీ, భయాన్ని చెప్పిన తండ్రి మాటలుగానీ చెవి కెక్కించుకోకుండా ఇద్దర్నీ తరిమి కొట్టింది కరుణ.

జీవితంలో మొదటి సారి ఓడిపోయిన నరసింహంగారు మొదలు నరికేసిన మ్రానులా కూలబడి పోయాడు. సుధీర్‌ని చంకనెత్తుకుని, అల్లుడు మామగారి చెయ్యిపట్టుకుని తిరిగొచ్చేశాడు.

ఇంటికొచ్చిన నరసింహంగారు, తెచ్చి పెట్టుకున్న గాంభీర్యంతో "జయా!"అని పిల్చాడు. "ఏమిటండీ?" అంటూ పుట్టెడు దుఃఖంతో ఎదురొచ్చిన భార్యని చూసి, చూడు జయా! అమ్మాయి కరుణ చచ్చిపోయింది. అది ఓ పిల్లాడిని వదిలి వెళ్లింది. వాడిని పెంచే బాధ్యత మనకుంది. ఈ క్షణం నుంచీ "కరుణ" అన్న పేరు ఈ ఇంట తలవడంగానీ, దానికోనం ఏడవటంగానీ విన్నా, చూసినా నేనూరుకునేది లేదు" అంటూ అల్లుడి వైపుకి తిరిగి "నాయనా! సుధీర్‌ని మాకిచ్చేసి నీ పాత జీవితాన్ని పీడకలగా మర్చిపోయి, నీకు పెళ్ళే కాలేదనుకుని, మళ్ళీ పెళ్ళి చేసుకుని నీ నూరేళ్ళ జీవితాన్ని ఆనందదాయకం చేసుకో బాబూ!' అంటూ సాగనంపాడు.

అంతే– ఆ ఇంట్లో మళ్ళీ ఎన్నడూ కరుణ పేరు తలవలేదు. ఎవరేని అడగబోయినా 'నా కూతురు చచ్చిపోయిందన్న" జవాబు ఆయన నోట విన్న వ్యక్తులు మరేం మాట్లాడలేక నోళ్ళు మూసుకునేవారు.

## కరిగే మనసు కావాలి

ఎవరో
కడలి కడుపును
నిలువునా చీల్చారు!
విలవిల్లాడిన సముద్రం
కన్నీళ్ళై ఎగసి పడింది!
దగ్గరి వాళ్ళు
సముద్రునితో జతకట్టిన వాళ్ళు
సందర్శకులు, సౌందర్య ప్రేమికులు
ఎందరో మరెందరో....
ఆ కన్నీటి వాలులో కలిసి కరిగారు
విగత జీవులై పేలి
ప్రపంచాన్ని కన్నీళ్ళ సంద్రం చేశారు!
కుటుంబాలకు కుటుంబాలు
ఊర్లకు ఊర్లు గల్లంతయ్యాక
దొరుకుతున్న శవాల గుట్టల్లో
ఇంకా ఏ ఆనవాళ్ళతో గుర్తుపట్టాలి!
ఆ శవాలు ఎవరి తాలూకు?
స్పష్టంగా చెప్పగలం
అవి నిజంగా మనుషులవే!
పోయిన వాళ్ళను చూసి
పోగొట్టుకొని కన్నీరు మున్నీరువుతున్న వాళ్ళను
చూసి
చలిస్తున్న మనం
కన్నీళ్ళలో కరగడమూ తెలియాలి!
కన్నీళ్ళను తుడవడమూ తెలియాలి!

– ఏలేశ్వరం వెంకటేష్

చదువుకునే వయసొచ్చిన సుధీర్‌ని గురుకులంలో చేర్పించారు.

తిని తిరుగుతున్నా జయమ్మకి మాత్రం ఈ గాయం లోలోన కుళ్ళబెట్టి మానసికంగా కృంగదీయసాగింది. భర్త ఎదురుగా నోరెత్తే ధైర్యంలేక మామూలుగా తిరిగేది.

మంచి రోజులు, ఆనంద దాయకమైన జీవితం ఎంతకాలం గడిచినా యిట్టే మర్చిపోతాం. ఆ రోజులు కూడా తొందరగా గడిచిపోయినట్లుంటాయి. చెడ్డరోజులు మాత్రం గడవడం దుర్లభమే!

కూతురు చేసిన పనికి తలెత్తుకోలేక నరసింహంగారు ఉద్యోగానికి రాజీనామాయిచ్చి, భార్యతో సహా వేరే రాష్ట్రంలోవున్న కొడుకు దగ్గరకు వెళ్ళిపోయాడు.

కొడుకూ, కోడలూ ఎంతో ఆప్యాయంగా చూసుకుంటూ వారికేలోటూ రానిచ్చేవారు కాదు. స్థలం మార్పుతోపాటు నా అన్న వాళ్ళమధ్యకి రావడంతో నెమ్మదిగా పుండు మాన్పుకోడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో మరో ఉప్పెన వచ్చి పడిందా కుంటుంబం పాలిట.

దయార్ధని ఆఫీసు వాళ్ళు ఆరు నెలల కోసం విదేశాలకి పంపించారు. అలా వెళ్ళిన వ్యక్తి తిరిగి భారత దేశానికి రాలేదు. మొదట్లో ఉత్తరాలు రాయడం, ఫోన్లు చేయడం చేసే దయార్ధ తరవాత్తరవాత తగ్గించాడు. కొన్నాళ్ళకి పూర్తిగా మానేసాడు. ఇక్కడి నుంచి వీళ్ళు దయార్ధ ఆఫీసుకి ఫోన్ చేస్తే అతను వేరే ఉద్యోగంలోకీ, వేరే వూరికి వెళ్ళిపోయాడని చెప్పారు. మరి కొద్ది రోజులకి తెలిసిన విషయం అక్కడో విదేశీయురాల్ని వివాహం చేసుకుని సెటిలయ్యాడన్నది.

ఆ విషయం విన్న కోడలూ, భార్యా ఘొల్లుమన్నారు. అంతే - నాకసలు పిల్లలే పుట్టలేదను కుంటాను అంటూ భార్యా, కోడలూ, మనుమరాలితో ఆ వూరొదిలి వచ్చేశాడు.

నా అన్న వాళ్ళెవరూ లేని వూరిని వెతుక్కుని మొదట్లో ఓ హోటల్లో దిగి మెల్లిగా ఓ యిల్లు చూసుకుని కాపరం పెట్టాడు. మళ్ళీ మరోసారి భార్యని, కోడల్ని ఏడవడానికి వీల్లేదని

## నిమీలితం

లోపలికీ బయటికీ
దూరమెంత?
నీకూ నీత్వానికీ
కాలమెంత?
నిద్రకీ స్పృహకీ మధ్య
రోడ్డెవరు వేశారు?

అడవిని కప్పుకున్న
దారి నిండా చీకటి
చీకటికీ కిరణానికీ
చెలిమి ఎంత?
లోయ
కొండపై కెక్కుతుందా?
కొండ
లోయలోకి జారుతుందా?
నిమ్నోన్నతాల మీద
వర్షానికి వేగమెంత?

రెప్పలోపలా
బయటా
మధ్య చర్మపు తెర
మంద మెంత?
నిశ్శబ్దం కడుపులోంచి
శబ్దానికి ప్రసవం
నడుమ మధనమెంత?
ప్రశ్నకూ
జవాబుకూ మధ్య
అనుభవమెంత?

ఇదేమిటీ
తలుపులు మూసి గొణుక్కుంటున్నాను
తీస్తాను
ఇప్పుడు
లోపలా నేనే!
బయటా నేనే!!

- డా॥ ఎన్.గోపి

హెచ్చరించాడు.

కూతురు రెక్కలు విరిచేసింది. కొడుకు తలే నరికేశాడు. పిల్లల్ని కంటాం, తమకున్న దాంట్లో ఉన్నతుల్ని చెయ్యాలని తాపత్రయ పడతాం. ఏ తల్లి దండ్రులు కన్న బిడ్డలో! అని పించుకోవాలనుకుంటాం గానీ తల్లి, తండ్రుల్ని అప్రతిష్ఠపాలు చేసే వారయితే? ఏ లోపంవల్ల వాళ్లిలా తయారయ్యారు? ఎంత తీరువగా పెంచాం! ఏం లోటు జరిగిందని యిద్దరికిద్దరూ కుక్కకూటికి ఎగబడ్డారు? ఛీ ఛీ వీళ్ళు పిల్లలా? పిశాచాలా? నా కోడలికి మళ్ళీ పెళ్ళి చేసి ఆ అమ్మాయి జీవితం కూడా చక్కదిద్దాలి'' అనుకున్నాడు నరసింహంగారు. ఆ ప్రయత్నాలు కూడా చెయ్యసాగాడు.

అత్తగారి కోసం కోడలూ, కోడలి కోసం అత్తగారూ ధైర్యంగా వుంటున్నట్లు నటిస్తున్నా బెంగతో యిద్దరూ కుళ్ళిపోతూ, చిక్కిశల్యాలు కాసాగారు. మనో వ్యాధికి మందులేదని నిరూపించి కోడలు జీవితాన్ని ముగించేసుకుంది. దాంతో మనుమరాలు స్వర్ణనికూడా బోర్డింగ్‌లో చేర్పించాడు. భార్య జయమ్మకి టి.బి. అని చెప్పగానే శానిటోరియంలో చేర్పించి వేలకి వేలు ఖర్చుపెట్టి వైద్యం చేయించాడు. రెండేళ్ళకి కోలుకుని తిరిగి ఇంటికొచ్చింది.

ఏళ్లు గడిచిపోయాయి. హాస్టల్‌లో పెట్టి చదివించిన సుధీర్, స్వర్ణల్ని యింటికి తీసుకొచ్చారు. వారితో "మిమ్మల్ని అనాథ శరణాలయం నుండి తెచ్చి పెంచి చదివించాం" అని మాత్రం చెప్పారు. ఓ మంచి రోజుని వారిద్దరికీ గుళ్ళో పెళ్లి చేసి, చిన్ననాటి స్నేహితుని ద్వారా వారికి ఢిల్లీలో ఉద్యోగం వేయించి కాపరం పెట్టించాడు.

హాస్టల్ జీవితం, శలవలకి జయమ్మ, నరసింహంగార్ల దగ్గరికి రావడమే తెలిసిన పిల్లలిద్దరూ ఆయన చెప్పిందే నిజమని నమ్మివారిని తాతా, బామ్మ అని పిలిచేవారు.

మళ్ళీ రెండు నెలల క్రితం జయమ్మకి అదే జబ్బు తిరగబెట్టింది. ఈ సారి నరసింహంగారు వైద్యం చేయించడంగానీ, మందు వెయ్యడంగానీ చెయ్యలేదు. కారణం- "నా కన్నా ముందు జయమ్మ ఈ లోకం నుంచి వెళ్లిపోవాలి. మగవాడు ఎదుర్కొన్నంత ధైర్యంగా ఆడవాళ్లు ఇలాంటి పరిస్థితుల్ని, కష్టాలనీ ఎదుర్కోలేరు. వారి మనసు సున్నితం. నేను సింహంలా వుండి బాధల్ని బైటకి కక్కుకోకుండా, భార్యని కక్కుకోనివ్వకుండా అణిచి వుంచబట్టి లోకం ఏమనడానికీ సాహసించలేదు. జయమ్మ నా తరవాత పోతే కాకుల్లా పొడిచే ఈ లోకుల్ని ఎదుర్కోలేదు. గాయాన్ని మాన్పడానికి బదులు, పుల్లెట్టి కెలికే ఈ సమాజంలో తలెత్తుకు తిరగలేదు. అందుకు నా కంటే ముందే వెళ్ళిపోవడం మంచిది" అని నిర్ణయించుకుని పంపేసాడు. ఈ నిజాన్ని బైటికి తెలియనివ్వకుండా మనమల్ని విదేశాలకి పంపేసాడు.

నిజమే నన్ను నేను జైల్లో బంధించుకున్నాను. భగవంతుడా ఇలాంటి దుస్థితి పగవాళ్లకి కూడా రాకూడదు. హే భగవాన్! నా మనుమలకీ విషయాలు ఎప్పటికీ తెలీనివ్వకు. త్వరలో నా జీవితానికీ ముగింపు వస్తుంది.

తమ చివరి దశలో బిడ్డలే తమని చూసుకుంటారని ఆశించిన తమని జీవచ్ఛవాలని చేసి, నలుగుర్లో బ్రతకనివ్వ కుండా చేశారు- అంతే ఆనాటి లయాగతూ నా నోరు పడిపోయింది. బంధువులతో బంధాలు తెంపేసుకున్నాను. కారణం?

భార్యకి మందిప్పించలేదు కారణం?

మనుమల్ని దూరంగా పంపేశాను కారణం?

వీటన్నింటికీ సమాధానాలు యిప్పుడు నా ఒక్కడికే తెలుసు. చూడు జయా! నా బాధ్యతలూ, పన్లూ ముగించేసుకున్నాను. ఇంక ఎంత త్వరగా నీ దగ్గర కొచ్చేద్దామా- అని ఎదురు చూస్తున్నాను. ఓ గంట నాకు గడుస్తోంటే, ఓ గంట నీకు దగ్గరవుతున్నానన్న ఆనందంతో రోజులు గడుపుతున్నాను జయా! త్వరగా నన్ను నీదగ్గరికి తీసుకెళ్ళు, మళ్ళీ మనం కలిసి స్వర్గంలో హాయిగా జీవిద్దాం. ఆ రోజు కోసం ఎదురు చూస్తూ వుంటా అంటూ కళ్ళంట కారుతున్న కన్నీళ్ళు తుడుచుకున్నాడు, మొదటిసారి మనసు తేలికయ్యేదాకా దుఃఖించిన నరసింహంగారు. ■